18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

సోమవారం | 10 మార్చి 2025 | పేజీలు 8

# శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ప్రారంభం



8లో

### పోలీసులు, విజిలెన్స్ అధికారులు సంయుక్తంగా

## నాన్ లోకల్ హాకర్లపై దాడులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** పవిత్రమైన తిరుమల క్షేత్రంలో శాంతి భద్రతలు కాపాడటం తో పాటు నేరాల నియంత్రణ, విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా తిరుమలలో పోలీసులు, విజిలెన్స్ వారి తో కలసి టూ టౌన్ సీఐ శ్రీరాములు గారు తనిఖీలు నిర్వహించినారు. తిరుమల లో భక్తులతో రద్దీగా ఉండే ప్రదేశాలైన నందకం గెస్ట్ హౌస్, వకుళమాతగెస్ట్ హౌస్, వరాహస్వామి గెస్ట్ హౌస్ ఏరియాలలో ఉన్న 25 మంది ఎలాంటి సర్టిఫికెట్స్ ఆధారాలు లేకుండా వ్యాపారాలు చేస్తున్నారు. నాన్ లోకల్ హ్యాకర్లును అనుమానితులను గుర్తించడం జరిగింది. నాన్ లోకల్ హ్యాకర్లు యొక్క నేర చరిత్ర గుర్తించేందుకు ఫింగర్ ప్రింట్స్, ఆధార్ డేటాను తనిఖీలు చేశాం.ఎలాంటి నేరా చరిత్రలు లేకపోవడంతో వాళ్ళందరినీ తిరుమల నుండి పంపించడం జరిగింది. తిరుమలలో ప్రశాంతమైన వాతావరణంలో హ్యాకర్లు వ్యాపారాలు చేసుకోవాలి. అనుమతి లేకుండా ఎవ్వరూ కూడా తిరుమలలో వ్యాపారాలు చేయడం నేరం. హ్యాకర్లు పోలీస్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే.. అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం. దేశ విదేశాల నుండి

మిగతా 2లో

### మాతృభాష వస్తే

# మరిన్ని భాషలైనా నేర్వవచ్చు

**శెట్టేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ**

**బహుభాషలు నేర్చుకోవడంపై ఆసక్తి**




**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ఒక దీపం అనంత దీపాలను వెలిగించినట్టు.. తపన ఉన్న ఓ ఉపాధ్యాయుడు తలిస్తే వందల, వేలమంది విద్యార్థులను ప్రతిభావంతులుగా ఎలాతీర్చిదిద్దవచ్చున్నది చిత్తూరు జిల్లా, శాంతిపురం, శెట్టేపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల చాటుతోంది. మారుమూల గ్రామంలో ఉన్న ఈ స్కూలు విద్యార్థులు బహుభాషలపై తమ ప్రత్యేకతను చాటుకొంటున్నారు. పాఠ్యాంశాల్లోని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలతో పాటు కన్నడం, తమిళం, మలయాళీ భాషలు ఇక్కడి విద్యార్థులు సులువుగా రాయటం, చదవడం, మాట్లాడడం చేస్తున్నారు. ఒక భాషలోని పద్యాలు, రచనలను మరో భాషలోకి అనువాదం చేయగలుగుతున్నారు.

ప్రత్యేక పరీక్షల్లో ఉత్తీర్ణత అధికారుల అనుమతితో ఆయా భాషల్లో ప్రావీణ్యులైన ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చి విద్యార్థుల భాషా పరిజ్ఞానంపై ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. గుడుపల్లి ఏపీ మోడల్ స్కూలు ఉపాధ్యాయ 5భాషలు నేర్చుకొంటున్నా కొత్త భాషలను సులువుగా నేర్చుకోవటం భలే సరదాగా ఉంది. ఏడాది క్రితం వరకూ తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషల్లోని పాఠ్యాంశాలు నేర్చుకోవటానికే కష్టపడేదాన్ని. యుడు షిజో మైకెల్ మలయాళంపై,

మిగతా 5లో

### సమాచార హక్కు చట్టానికి

# తూట్లు




**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** సమాచార హక్కు చట్టానికి పెద్దపంజాణి మండలంలోని విద్యాశాఖఅధికారులు తూట్లు పొడిచారు. సమాచార హక్కు చట్టం తమ చుట్టంలా వ్యవహరిస్తున్నారు. పెద్దపంజాణి మండల విద్యాశాఖకు సంబంధించిన విద్యాశాఖ అధికారుల పరిధిలోని సమాచారాన్ని కోరుతూ సమాచార హక్కు చట్టం కింద దంఖాస్తు చేసుకుని నెల రోజుల పైన గడుస్తున్నా సమాచారాన్ని దరఖాస్తుదారుడికి సమాచారం ఇవ్వకపోవడం పెద్దపంజాణి మండల విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట. పెద్దపంజాణి మండల పత్రికా విలేకరి మండల విద్యాశాఖకు సంబంధించి సమాచార హక్కుచట్టం-2005 ద్వారా పెద్ద పంజాణి మండలంలోని విద్యాశాఖ అధికారులకు ఫిబ్రవరి నెలలో దరఖాస్తు చేసారు. దరఖాస్తుదారునికి నెల రోజులు లోగా కోరిన సమాచారాన్ని సమాచార హక్కు చట్టం కింద అందివ్వవలసి ఉండగా ఇంతవరకు దరఖాస్తుదారునికి సమాచారం ఇవ్వకపోగా రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించేశామని ఎంఈఓలు మండలంలో

మిగతా 5లో

## మెట్రో నగరాలకు ధీటుగా శ్రీమారుతి హాస్పిటల్‌లో వైద్యసేవలు

4లో



**రంజాన్ వేళలు**

ఇఫ్తార్ : 6.24 (సోమవారం)

సెహరి : 5.08 (మంగళవారం)

## పోలీసులు, విజిలెన్స్ అధికారులు సంయుక్తంగా నాన్ లోకల్ హాకర్లపై దాడులు

(మొదటిపేజీ తరువాయి)



తిరుమల తిరుపతి దేవస్థానాన్ని దర్శించుకునేందుకు భక్తులు వస్తూ ఉంటారు. ఇతర ప్రాంతాల నుండి వస్తున్న భక్తులకు ఎవరు ఇబ్బంది కలిగించిన కఠిన చర్యలు తప్పవు.నాన్ లోకల్ హాకర్స్‌కు పోలీసులు ఎవరు అనుకూలంగా వ్యవహరించిన అలాంటి వారిపైన కూడా చర్యలు తప్పవని హెచ్చరించిన ఎస్పీగారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి మన్మోహన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి దర్శించుకున్నారు.



ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి మన్మోహన్ స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకొన్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## జిల్లాస్థాయి చిత్రకళాపోటీలో పూజితకు ప్రథమ బహుమతి

**యాదమరి, మేజర్‌న్యూస్:** చిత్తూరు సమగ్ర శిక్ష, డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో చిత్తూరులోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి నేషనల్ సైన్స్ డే కార్యక్రమంలో భాగంగా డిఇఓ వరలక్ష్మి ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థులకు (3,4,5 తరగతులకు) పాఠశాలలో అందుబాటులో ఉండే వనరుల పొదుపు చేయుట అనే అంశంపై చిత్రలేఖన పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో యాదమరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5 వ తరగతి చదువుతూ వున్న విద్యార్థిని ఎస్. పూజిత ప్రథమ బహుమతిని సాధించింది. ఈ బహుమతిని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మద్దిపట్ల వెంకటరమణ నాయుడు ఎస్ .పూజితకు ప్రథమ బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో డి వై ఇ ఓ. బి. చంద్రశేఖర్ , జూరీ కమిటీ మెంబర్స్ బి .అరుణ్ కుమార్, ఏ. మురళి సింగ్, ఆర్ట్ మాస్టర్ కె. దామోదరాచారి, వినాయక ఆచారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పూజితను అభినందించారని యాదమరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్ట్ మాస్టర్ కే .దామోదరాచారి తెలిపారు.




## సాంప్రదాయబద్ధంగా గోపుర కలశ ప్రతిష్ట

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** స్థానిక వేణుగోపాలస్వామి పున ప్రతిష్ట విమాన గోపుర కలిసి ప్రతిష్ట ఆలయ సంరక్షణ కుంబాభిషేక కార్యక్రమంలో భాగంగా ఆదివారం గోపుర కలశ ప్రతిష్టను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు ప్రధాన కలశలములు గ్రామ ఊరేగింపు ఆరాధన వాస్తు హోమం ప్రధాన కుంభ స్థాపన అర్చన ధాన్యాధి వాసము జలదాదివాసము ప్రధాన హోమాలు ఆరాధన నివేదన స్నాపన తిరుమంజసం వంటి కార్యక్రమాలతో పాటు సాయంత్రం యాగశాల ఆరాధన హోమం కుంభ ఆరాధన పుష్పాదివాసము సయ్యాధి వాసము ఆరాధన నివేదన తీర్థప్రసాద వినియోగము వంటి కార్యక్రమాలు నిర్వహించారు వేద పండితుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయం పలు రకాల పుష్పాలతో మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలంకరణతో అలంకరించబడింది అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు ప్రసాద వినియోగం జరిగింది.



## వైకాపా నియోజకవర్గ యూత్ వింగ్ అధ్యక్షుడిగా భాస్కర్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ యూత్ వింగ్ అధ్యక్షుడిగా చంద్ర గిరికి చెందిన కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డిని పార్టీ అధిష్టానం ప్రకటించింది. గత 12 సంవత్సరాలుగా పార్టీ ఉన్నతి కోసం యూత్ నాయకుడిగా అనేక కార్యక్రమాలతో అందరి దృష్టిని ఆకర్షించారు. అనంతరం కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చిన పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ వైసిపి పార్టీని అధికారం లోకి తీసుకోరావడానికి తన వంతు కృషి చేస్తూ నని తెలిపారు. అలాగేప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ యువతతో కలిసి వైసీపీని బలోపేతం చేస్తామని అన్నారు. నాకు ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర నాయకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, చంద్రగిరి వైసిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి, జిల్లా యూత్ అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి , కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు.



## చలో పిఠాపురం మహా సభకు భారీగా తరలి వెళ్తున్నాం

### జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పిఠాపురంలో జరిగే జనసేన వ్యవస్థాపక దినోత్సవ సభకు సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచి జనసైనికులతో భారీగా తరలి వెళ్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ కుమార్ తెలిపారు.నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ భవన్లో ఆదివారం ప్రవీణ్ కుమార్ సారథ్యంలో 6 మండలాలకు సంబంధించిన నాయకులతో సన్నాక సమావేశం నిర్వహించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో జరిగే జనసేన సభను విజయవంతం చేయాలన్నారు.మార్చ్ 14వ తేదీన పిఠాపురంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి సూళ్లూరుపేట నియోజకవర్గ ఆరు మండలాల ప్రజలు నాయకులు కార్యకర్తలు జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ పిలుపునిచ్చారు. ఆదివారం నాయుడుపేట అంబేద్కర్ భవనంలో నిర్వహించిన చలో పిట్టపురం సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు... పవన్ కళ్యాణ్ సూచనలమేరకు పిఠాపురం పిఠాపురం కార్యక్రమానికి హాజరయ్యే వారిని సురక్షితంగా పిఠాపురం కి తీసుకెళ్లి మరల వారి గ్రామాలలో వారిని శ్రేయస్కారంగా దించే బాధ్యత జన సైనికులు తీసుకుంటారని... కార్యక్రమానికి హాజరయ్యే వారు ముందుగా తెలియజేస్తే వాహనాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బస్సును ఢీకొన్న మోటార్ సైకిల్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలోని ఎన్ఎస్ఆర్ కాలనీ సమీపంలో రోడ్డుపై నిలిపి ఉన్న ప్రైవేట్ బస్సును మోటార్ సైకిల్ ఢీకొన్న ప్రమాదంలో పట్టణంలోని శ్రీరామ్‌నగర్ ప్రాంతానికి చెందిన నరేష్‌తో పాటు చిట్టమూరు ప్రాంతానికి చెందిన అతని స్నేహితుడు నరేష్‌రెడ్డిలకు తీవ్రగాయాలైయ్యాయి. బస్టాండ్ ప్రాంతం నుంచి సీఎజ్ తేజ సెంటర్ వద్దకు వెళుతున్న క్రమంలో రోడ్డుపై బస్సును నిలిపి ఉన్న క్రమంలో బస్సును వేగంగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. క్షతగాత్రులను స్థానికులు 108 వాహనంలో నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. ప్రథమ చికిత్సల అనంతరం వారిని మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు. ఇదిలా ఉండగా పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ ప్రాంతంలో ప్రతి నిత్యం రహదారిపై పరిశ్రమలకు సంబంధించిన బస్సులు, ఇతర ప్రైవేట్ బస్సులను పదుల సంఖ్యలో పార్కింగ్ చేయడంతో తరచూ ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయి. అధికారులు స్పందించి ఇలా ఇష్టానుసారంగా రోడ్డుపై పార్కింగ్ చేయకుండా తగుచర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## గౌడ సంఘం మండల స్థాయి ఎన్నికలు ఏకగ్రీవం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలం గౌడ సంఘం ఎన్నికలు ఆదివారం రాయలచెరువు గ్రామంలో గౌడ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు బాబు గౌడ్ అధ్యక్షతన జరిగాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన చెప్పారు. గౌడ సంఘం మండల అధ్యక్షులుగా రాచపల్లి దేవరాజుల గౌడ్ ఉపాధ్యక్షులుగా అరగొండ నరసింహులు గౌడ్ జడపల్లి మాతయ్య కోశాధికారిగా మాదాసి మురగయ్య తో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గౌడ సంఘ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ తుమ్మల చంగయ్య రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మాదాసు హేమలత గౌడ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చిరంజీవి గౌడ్ జిల్లా గౌడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దిండి పాటి కుమారస్వామి గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు గాలేటి చిరంజీవి గౌడ్ జిల్లా యువత అధ్యక్షులు నడవాటి మల్లికార్జున గౌడ్, తిరుపతి సిటీ అధ్యక్షులు తిరకాల మునుశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా రాష్ట్ర మహిళా విభాగ అధికార ప్రతినిధిగా శ్రీదేవి రెడ్డి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగ అధికార ప్రతినిధిగా కమలాపురం శ్రీదేవి రెడ్డిని నియమిస్తూ వైయస్సార్సీపీ పార్టీ కార్యాలయం ఉత్తర్వులను జారీ చేసింది. రొంపిచెర్ల మండలంలోని జాండ్లవారి పల్లి గ్రామపంచాయతీ, దుస్సావారి పల్లికి చెందిన కమలాపురం రవీంద్రనాథ్ రెడ్డి భార్య కమలాపురం శ్రీదేవి రెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేది. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు కృషి చేస్తూ ఉన్నారు. దీంతో గుర్తించిన పార్టీ అధిష్టానం ఆమెకు ఈ అవకాశాన్ని కల్పించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు అనుగుణంగా నడుచుకుంటానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర మహిళా విభాగ అధికార ప్రతినిధిగా నియామకానికి సహకరించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి, పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.



## పశు భీమాను సద్వినియోగం చేసుకోండి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** పశు భీమాను పాడి రైతులు సద్వినియోగంచేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పశుభీమా కార్యక్రమం కింద మండలంలోని 7 సెంటర్లకు గాను 150 పశువులకు భీమా టార్గెట్ ఫిక్స్ చేయడం జరిగిందన్నారు. ఈ పశు భీమా మూడు సంవత్సరాల కాలం పాటు ఉంటుందన్నారు. రూ.30 వేలు విలువచేసే పశువులకు రైతు రూ.397 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. రైతు తరుపున ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో రూ.1536 చెల్లించడం జరుగుతుందని తెలిపారు. భీమాను ఒక ఈత అయిన పశువులకు 8 సంవత్సరాల కింద ఉన్న పశువులకు భీమా చేసుకోవచ్చని అన్నారు. ఈ పశు బీమా పథకాన్ని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ కోరారు.

## ఎన్‌హెచ్ఆర్ఎస్‌జెసి ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా ఎం.రమేష్ బాబు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** నేషనల్ హ్యూమన్ రైట్స్, సోషల్ జస్టిస్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎం.రమేష్ బాబు నియమితులయ్యారు. అయన ఈ పదవిలో ఒక సంవత్సరం పాటు కొనసాగుతారు. ఎం.రమేష్ బాబు మాట్లాడుతూ తనపై ఎంత నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ఎన్ హెచ్ ఆర్ ఎస్ జె సి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మెహతాబ్ రాయ్‌కి, రాష్ట్ర చైర్మన్ గౌడపేరు చిట్టిబాబుకి, ఏపీ ఇన్చార్జ్ సర్వేందర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

### జనసేన సమన్వయకర్త డాక్టర్ బి.వి నరేష్

**కుప్పం, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుక "ఛలో పిఠాపురం" ఆత్మీయ సమావేశంను విజయవంతం చేయాలని జనసేన కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ బి.వినరేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మార్చి 14న పిఠాపురంలో నిర్వహించిన చలో పిఠాపురం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క జన సైనికులు, వీర మహిళలు ముందుకు రావాలని కోరారు. మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించామని నియోజకవర్గంలోని నాలుగు మండలాల జనసైనికులు, వీర మహిళలు పిఠాపురంలో నిర్వహించే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు కుప్పం నుంచి భారీగా తరలి వెళ్ళనున్నట్లు చెప్పారు. అనంతరం చలో పిఠాపురం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పవన్ మహేష్, అమీర్, హరీష్, కిషోర్, నవనీత, సురేష్, గణేష్, హంసాగిరి, బాలు, పవన్, భాస్కర్, పాండు, చంద్రశేఖర్, రాహుల్ తదితరులు ఉన్నారు.



## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలోమార్చి 14న జరగనున్న 12వ జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టరను ఆవిష్కరించిన ఏపీమాల వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ డైరెక్టర్, గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో జనసైనికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉసురుపాటి విజయ్, టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్, వెంకటేష్, ఉదయ్, టౌన్‌కమిటీ ఉపాధ్యక్షులు సూర్య నరసింహులు, ప్రధాన కార్యదర్శి మహేంద్ర, కార్యదర్శి సునీల్, మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి, మండల సంయుక్త కార్యదర్శి రుద్ర, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మాదాసి వెంకటేష్, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి అన్నామలై, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మేలుము దొడ్డి గ్రామంలో అగ్నిప్రమాదం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మేలుము దొడ్డి గ్రామంలో అగ్నిప్రమాదం జరిగిందని ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ సుమారుగా 2.30 గంటల ప్రాంతంలో మేలుము దొడ్డి గ్రామంలో అగ్నిప్రమాదం జరుగుతున్నదని వార్త రావడంతో తమ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి మంటలను ఆర్పేసాము అన్నారు ఎస్. మహేష్, తండ్రి ఎస్. కృష్ణారెడ్డికి చెందిన నివాస గృహం పక్కన చెత్తాచెదారం అంటుకుని పక్కన ముళ్ళ పొదలదగ్గర వాడకంలో లేకున్నా ఉన్న ఎపి03ఎజెడ్7878 మహేంద్ర బుల్లోర అగ్ని ప్రమాదానికి గురైనట్లు నిర్ధారించడం జరిగిందని. ఈ అగ్ని ప్రమాదానికి కారణం ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం వలనజరిగినట్టు ఊహించడ మైనదని ఈ అగ్ని ప్రమాదం నందు నష్టం సుమారు 1,75,000 రూపాయల వరకు ఉండొచ్చు అన్నారు.



## నేడు డయల్ యువర్ కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నేడు డయల్ యువర్ కమిషనర్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం అదేవిధంగా అర్జీలు, పిర్యాదులు ఇచ్చే వారి కోసం ఉదయం 10:30 నుండి "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం జరుగుతుందన్నారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208కి కాల్ చేసి మాట్లాడవచ్చని ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు. అర్జీదారులు వినతి పత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలన్నారు.



# విధేయతకు పట్టం... పలువురు హర్షం

### వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ అధ్యక్షులుగా అశ్విన్ రెడ్డి, సుధీర్ రెడ్డిల నియామకం





**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సీపీ గూడూరు నియోజకవర్గ పదవులకు చిట్టమూరు మండలానికి చెందిన ఇద్దరు యువ నాయకులకు పట్టం కడుతూ ఆ పార్టీ కేంద్ర కమిటీ అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. మండలంలోని అరవపాలెం పంచాయితీకి చెందిన వాకాటి అశ్విన్ రెడ్డిని నియోజకవర్గ కల్చరల్ వింగ్ అధ్యక్షులుగా, యాకశిరి పంచాయతీకి చెందిన మాచి రెడ్డి సుధీర్ రెడ్డి యువత అధ్యక్షులుగా ఎంపికయ్యారు. వైయస్సార్సీపీని నమ్ముకుని క్రమశిక్షణ,నిబద్ధతతో పనిచేస్తూ పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమించారు.సాధారణ కార్యకర్త నుంచి అంచెలంచలుగా ఎదిగారు. విధేయతకు పట్టం కడుతూ అధిష్టానం నియోజకవర్గ స్థాయి పదవులను కట్టబెట్టి గౌరవించింది. పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ ఎదిగారు. పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా క్రమశిక్షణతో పార్టీ పటిష్టతకు అందరికీ అందుబాటులో అంకితభావంతో పనిచేశారు. తనపై నమ్మకంతో పదవులు కట్టుపెట్టిన పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయమన్న అశ్విన్ రెడ్డి, సుధీర్ రెడ్డిలు అధినేత జగన్మోహన్ రెడ్డి, పార్టీ అధిష్టానం, ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధే లక్ష్యంగా పటిష్టతకు, పూర్వవైభవానికి చిత్తశుద్ధితో తమ వంతుగా పని చేస్తామని తెలిపారు. ఇరువురు ఎంపికపై వైయస్సార్సీపి మండలకన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, పలువురు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# లారీ, స్కూటర్ ఢీ.. ఒకరికి తీవ్ర గాయాలు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని అరవపాలెం ఉన్నత పాఠశాల సమీపంలో లారీ, స్కూటర్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయా లైన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు కొత్తగుంట నుండి నాయుడుపేట వైపు వెళ్తున్న లారీని ఎదురుగా వస్తున్న స్కూటర్ ఢీకొనడంతో స్కూటరిస్టుకు తలపై తీవ్ర గాయమై రక్తస్రావమైంది. అపస్మారకస్థితిలోకి వెళ్లడంతో 108 సాయంతో నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మండలంలోని ఎల్లసిరిలో అమ్మమ్మ ఇంటి వద్దకు వచ్చి స్వగ్రామైన వాకాడు గొల్లపాలెంకు స్కూటర్ పై వెళుతున్న క్రమంలో అరవపాలెం ఉన్నత పాఠశాల వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. వారం రోజుల వ్యవధిలో ట్రాక్టర్‌ను ఢీకొన్న స్కూటరిస్టు ఒకరు మృతి చెందగా కారు, స్కూటర్ ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా ఆది వారం మరోమారు లారీ, స్కూటర్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన ఆందోళన కలిగిస్తోంది. ఈ రహదారి వెంబడి ఇదే ప్రాంతంలో వరుస ప్రమాదాలు చోటుచేసు కుంటుండడం వాహనదారులను కలవర పెడుతోంది.

ఈ రహదారి వెంబడి అతివేగంగా నడపడం, నియమాలు పాటించకపోవడం, మద్యం మత్తులో వాహనదారులు విచ్చల విడి ప్రయాణాలు కొనసాగిస్తుండడం, యువకులు పలువురు రాష్ డ్రైవింగ్‌కు పాల్పడు తుండడం తరచూ చర్చనీయాశం కాగా, నియంత్రించాలని స్థానికులు పలువురు కోరుతున్నారు.






# యువత కోసం కుప్పంలో 11న ఉద్యోగ మేళా

### చిత్తూరు, కుప్పం ప్రాంతాల యువతకు 500కి పైగా ఉద్యోగ అవకాశాలను అందించేందుకు 1యం1బి, కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థతో భాగస్వామ్యం

**చిత్తూరు/కుప్పం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్-ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొందిన 1యం1బి (1M1B - One Million for One Billion) సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ (కాడ)తో కలిసి, మార్చి 11, 2025, మంగళవారం, కుప్పం ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయం, సమగ్ర కార్యాలయ సముదాయం, నేతాజీ రోడ్, కుప్పంలో తొలి ఉద్యోగ మేళాను ఉదయం 9.30 నుండి సాయంత్రం 7.00 వరకు నిర్వహిస్తోంది. ఈ ఉద్యోగ మేళా ఆంధ్రప్రదేశ్, ముఖ్యంగా చిత్తూరు మరియు కుప్పం ప్రాంతాల యువతకు ఉపాధి అవకాశాలను అందించేందుకు ఉద్దేశించబడింది. ఇది నైపుణ్యాలు కలిగిన యువతను ప్రముఖ కంపెనీలతో కలిపే ప్రాముఖ్యత కలిగిన నియామక వేదిక. ఈ మేళాలో సౌరశక్తి, తయారీ, రిటైల్, ఎలక్ట్రానిక్స్, టెలికాం, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ మరియు విద్యా రంగాల్లో 500కి పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయి. ఈ కార్యక్రమం ప్రతిభావంతులైన అభ్యర్థులకు స్థిరమైన, మంచి వేతనంతో కూడిన ఉద్యోగ అవకాశాలను అందించడంతో పాటు, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. అర్హతలు: అభ్యర్థులు 10వ తరగతి, 12వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి లేదా డిగ్రీ/డిప్లొమా పూర్తి చేసి ఉండాలి. ఎంపికైన అభ్యర్థులు, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో ఉద్యోగాలకు నియమించబడే అవకాశం ఉంటుంది. వారి వారి అర్హతలను, నైపుణ్యాలను బట్టి వేతన శ్రేణి రూ.15,000 నుంచి రూ. 80,000 వరకు పొందే అవకాశం. ఎంపికైన అభ్యర్థులను 1యం1బి, కాడ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా సన్మానించనుంది. గత జనవరిలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారత దేశంలో మొదటి 1యం1బి గ్రీన్ స్కిల్స్ అకాడమీ సెంటర్‌ను కుప్పంలో ప్రారంభించారు.

1యం1బి ఫౌండేషన్, కాడ భాగస్వామ్యంలో ఏర్పాటైన ఈ కేంద్రం యువతకు హరిత నైపుణ్యాల శిక్షణ, కెరీర్-రెడీనెస్ ప్రోగ్రామ్‌లను అందిస్తూ, రాష్ట్రం మరియు దేశవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు దోహదపడు తోంది. కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మట్, మాట్లాడుతూ 1యం1బి ఉద్యోగ మేళా కాడ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంలో మరో ముఖ్యమైన మెట్టు. గ్రీన్ స్కిల్స్ అకాడమీ కెరీర్ రెడీనెస్ సెంటర్ ద్వారా, ముఖ్యమంత్రి ఆదర్శ నియోజకవర్గమైన కుప్పంలో యువతకు ఉద్యోగ అవకాశాలు అందించేందుకు పాటుపడుతున్నాం. భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో ఉద్యోగ మేళాలను కుప్పంలో నిర్వహిస్తాము. 1యం1బి వ్యవస్థాపకుడు మనవ్ సుబోధ్ మాట్లాడుతూ 1యం1బి ఉద్యోగ మేళా కేవలం ఒక నియామక డ్రైవ్ మాత్రమే కాదుఇది యువతకు కెరీర్‌ను రూపొందించే అవకాశం. మేము 500 ఉద్యోగా లను అందించడమే కాదు, యువత భవిష్యత్తును నిర్మించేందుకు మార్గం సుగమం చేస్తున్నామన్నారు.

# వైఎస్ఆర్ సీపీ యువత పోరును విజయవంతం చేద్దాం

**పార్టీ జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి**



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:**

ప్రతి నియోజకవర్గం నుంచి బాధిత విద్యార్థులు తరలి రావాలి. జిల్లా పార్టీ విద్యార్థి విభాగం నేతలు బాధ్యత తీసుకోవాలి. పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తును అంధకారం లోకి నెట్టింది. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ఆయా కాలేజీలకు చెల్లించకుండా చేతులు ఎత్తేయ దంతో పేద విద్యార్థులు ఫీజులు కట్టలేక.. పరీక్షలు రాయలేక.. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.. ఇవన్నీ కూటమి పార్టీలకు కనిపించవు.. అందుకే ఈ గుడ్డి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 12న జరిగే యువత పోరును విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నామంటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. తిరుపతి పద్మావతీ పురంలోని భూమన కరుణాకర్ రెడ్డి ఇంటి వద్ద పార్టీ ముఖ్యనేతలతో కలసి యువత పోరుకు సంబంధించిన పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష, తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల పార్టీ సమన్వయకర్తలు భూమన అభినయ్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, బియ్యపు మధుసూదన్ రెడ్డిలతో పాటు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలతో కలసి యువత పోరు పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం భూమన మాట్లాడు తూ తిరుపతి, చిత్తూరు జిల్లాల కలెక్టర్ కార్యాలయా ల వద్ద 12వ తేదీన యువతపోరుపై నిరసన వ్యక్తం చేసి కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించే కార్యక్రమానికి బాధిత విద్యార్థులను పెద్ద ఎత్తున తీసుకురావాలన్నారు. ఆ బాధ్యతలను పార్టీకి అను బంధమైన విద్యార్థి విభాగం నేతలు చేపట్టాలని, వారికి ఆయా నియోజకవర్గాల పార్టీ ఇన్చార్జిలు సహకరించాలని సూచించారు. జిల్లా పార్టీ అధ్యక్షునిగా తమవంతు సహకారం అందిస్తానని, విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా యువత పోరులో భాగస్వామ్యం చేయవచ్చని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆ కార్యక్ర మం జరుగుతుందని, చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు, తిరుపతి కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగే యువత పోరుకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆ విష యాన్ని పార్టీలో ప్రతి ఒక్కరు గుర్తుంచుకుని యువతపోరును విజయవంతం చేయడానికి శక్తి వంచన లేకుండా పనిచేయాలని విన్నవించారు. అనంతరం జిల్లా పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడు తూ ఇప్పటికే అన్ని నియోజకవర్గాలకు విద్యార్థి విభాగం తరపున అధ్యక్షులను నియమించడం జరిగిందని, వారంతా ఉత్సాహంగా పనిచేయాల న్నారు. విద్యార్థులను తరలించే విషయంలో ఎక్కడా సమస్య రాకుండా ఆయా నియోజకవర్గాల పార్టీ ఇన్చార్జిలు బాధ్యత తీసుకుని రవాణా సౌకర్యం కల్పించాలని విన్నవించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం నేతలు, తిరుపతి నగరపాలక సంస్థకు చెందిన పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా వీరభద్ర స్వామి మైలేరు మహోత్సవం

**స్వామివారి సేవలో ఎమ్మెల్యే గురజాల తండ్రి చెన్నకేశవులు నాయుడు**



**చిత్తూరు బ్యూరో, మేజర్న్యూస్:**

జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో స్థానిక తోటపాల్యం సమీపంలో వెలసిన వీరభద్ర స్వామి వారి మైలేరు మహోత్సవం ఆలయ వంశపారపర్య ధర్మకర్త దక్షిణాది రాష్ట్రాల బీసీ సంక్షేమ ఇన్చార్జ్ షణ్ముగం ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారి మైలేరు మహోత్సవ పూజా కార్యక్రమంలో చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ తండ్రి చెన్నకేశవులు నాయుడు పాల్గొన్నారు. ఆయనకు షణ్ముగం ఆలయ ధర్మకర్తలు ఘన స్వాగతం పలికి వీరభద్ర స్వామి, రేణుక అమ్మవార్ల దర్శనాన్ని కల్పించి స్వామివారి తీర్థ ప్రసాదాలను, విశేష వస్త్రాలను అందించారు.

అలాగే స్వామివారి సేవలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి హేమావతితో పాటు కార్పొరేటర్లు శశి కుమార్, వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు కోలా కిరణ్ కుమార్ ను సైతం స్వామివారి సేవలో పాల్గొన్నారు వీరికి కూడా అమ్మవారి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రాలను ఆలయ ధర్మకర్తలు అందించారు. స్వామి వారి మైలేరు మహోత్సవ కార్యక్రమంలో భాగంగా స్వామివారికి ఆలయ అర్చకులచే ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించి పురవీధులలో ఊరేగించారు. వీరభద్ర స్వామి మైలేరు మహోత్సవ పూజలను దోబీ కులస్తులు ప్రతి ఏడాది మార్చి మాసంలో నిర్వహించుకోవడం ఆనవాయితీగా నిర్వహించడం జరుగుతోంది. ఈ మహోత్సవ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక ధర్మకర్తలు చంద్రశేఖర్, శ్రీ దుర్గ, శ్రీనాథ్, మదన్, ప్రసాద్, శివ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**ప్రతి ఇంటికి ఎన్టీఆర్ సుజల సురక్షిత తాగునీరు**




**కుప్పం, మేజర్న్యూస్:**

కుప్పం మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటికి ఎన్టీఆర్ సుజాల సురక్షిత తాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఎన్టీఆర్ సుజాల స్రవంతి తాగునీటి ట్యాంకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకొస్తున్న మని కొత్తపేట ఇంచార్జ్ అప్పు (ముఖేష్) పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా ఎన్టీఆర్ సుజల స్రవంతి త్రాగునీటి ట్యాంకును కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి కొళాయి ద్వారా త్రాగునీలు ప్రజలకు అందించడం జరిగిందన్నారు.

కొత్తపేటకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకుల తో కలిసి మాజీ జెడ్పిటిసి రాజకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ సత్యేంద్ర శేఖర్ సహకారంతో ఎన్టీఆర్ సుజాల స్రవంతి త్రాగునీటి ట్యాంకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకు రావడం జరిగింది అని తెలిపారు. ఎమ్మెల్సీ కంచర్ల మాట్లాడుతూ కుప్పం పట్టణంతో పాటు నియోజకవర్గంలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. అదే విధంగా ఎన్టీఆర్ సుజల సురక్షిత మంచినీటి సరఫరాను పునరుద్ధరించి, మిషనరీలను ఆధునీకరణ చేసి ప్రజలకు సుద్ధ జలం అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జిలు, వార్డు ఇన్ చార్జీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు గోపీనాథ్, జయమ్మ, సుకుమారి, మహేంద్ర వాసు, మురళీ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

**జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు**



**చిత్తూరు క్రైమ్, మేజర్న్యూస్:**

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని చిత్తూరులోని స్థానిక ఏఆర్ పోలీసు కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంద ని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఓ ప్రకటనలో తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఫిర్యాదుదారులు తమ సమస్యలను ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో అర్జీలను సమర్పించి పరిష్క రించుకోవాల్సిందిగా జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు సూచించారు.

# మెట్రో నగరాలకు ధీటుగా శ్రీమారుతి హాస్పిటల్‌లో వైద్య సేవలు

**హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మారుతి కృష్ణ**



**తిరుపతి రూరల్, మేజర్న్యూస్:**

బెంగళూరు చెన్నై హైదరాబాదు లాంటి మెట్రో నగరాలకు ధీటుగా శ్రీ మారుతి హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తు న్నట్లు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మారుతి కృష్ణ తెలిపారు. స్థానిక బస్టాండ్ సమీపంలోని శ్రీ మారుతి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో 37 సంవత్సరాల మహిళలకు అరుదైన ఊపిరితిత్తుల శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. డాక్టర్ మారుతి కృష్ణ మాట్లా డుతూ 37 సంవత్సరాల మహిళ ఆయాసం ఎక్కువగా ఉండటం,ఎడమ పక్కన ఊపిరితిత్తి పూర్తిగా మూసుకుపోవడంతో బెంగళూరు నుండి శ్రీ మారుతి హాస్పిటల్‌కి రావడం జరిగిందన్నారు. ఈ మేరకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఊపిరితిత్తుల్లో క్యాన్సర్ గడ్డ ఉండడం,అదేవిధంగా నీరు పేరుకుపోయి ఊపిరి పీల్చుకోవడం కూడా బాగా ఇబ్బందిగా ఉన్నట్లు గమనించారు.వెంటనే ప్రముఖ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ నరసింహ పర్యవేక్షించి తన వైద్య బృందంతో కలిసి బ్రోంకో స్కోపీ చేసి ఊపిరితిత్తులలోని క్యాన్సర్ గడ్డను తొలగించారు.అదేవిధంగా తొరకో స్కోపీ చేసి గడ్డకట్టిన నీరు పొరలను తొలగించి ఊపిరితిత్తులను విచ్చు కునేలా చేశారు.ఎంతో క్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను ఇంటర్వెన్షనల్ పలమ నాలజిస్ట్, సిటీసర్జరీ విభాగం వారు విజయ వంతంగా నిర్వహించినట్లు ఆయన పేర్కొ న్నారు. వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అన్ని విభాగాలు ఒకే చోట ఉండడం మే కాక అత్యంత అనుభవం కలిగిన ప్రముఖ వైద్యులు తమ ఆసుపత్రిలో ఉండడం వల్లనే ఎంతో క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నా మన్నారు. ఇపుడు మన మారుతి హాస్పిటల్ నందు మెట్రో నగరాలలో మాత్రమే అందు బాటులో ఉండే అత్యాధునిక వైద్య సేవలను, ఇక్కడే అందుబాటు ధరల్లో అందిస్తున్నామని, హాస్పిటల్ వైద్య సేవలు ప్రక్క రాష్ట్రాలకు కూడా వ్యాపిస్తున్నాయి అని ఆనందం వ్యక్తం చేశారు. తిరుపతి రాయలసీమ ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పలమనాలజిస్ట్ డాక్టర్ నరసింహ, సిటీ సర్జన్, అనస్తీసియా వైద్యులు డాక్టర్ మహేష్,హాస్పిటల్ వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాష వస్తే మరిన్ని భాషలైనా నేర్వవచ్చు

(మొదటిపేజీ తరువాయి)





గుడుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎస్.మణి తమిళంపై, కర్ణాటకలోని వేమన విద్యా సంస్థల ఉపాధ్యా యురాలు ఎస్వనజాక్షి కన్నడ భాషపై మొత్తం 94 మంది విద్యార్థుల స్థాయిలను ఇటీవల పరీక్షించారు. వీరిలో కన్నడంలో 93 మంది. మలయాళం కానీ మా హెడ్మాస్టర్ చెప్పిన విధానం పాటిం చటంతో ఆ భాషలతో పాటు మల యాళం, తమిళం, కన్నడ కూడా సులు వుగా నేర్చుకున్నాను. ఇదే ప్రేరణతో భవిష్యత్తులో నేను భాషా పండిట్ అవుతాను.

**– ఏం. వైష్ణవి, 9వ తరగతి**

విద్యార్థి బహు భాషా ప్రావీణ్యాన్ని పరీక్షిస్తున్న పరీశీలకులు (25)లో 45 మంది, తమిళంలో 36 మంది సంతృప్తికర ప్రతిభను చాటుకున్నారు.

**ప్రధానోపాధ్యాయుని సంకల్పం...** ఇక్కడ ప్రధానోపాధ్యా యుడుగా ఉన్న తీగల వెంక టయ్య భాషల పట్ల ఆసక్తితో

రూపకల్పన చేసిన విస్తరిస్తే బాగుంటుంది. కార్యక్రమం విద్యార్థులను బహుభాషా కోవి దులుగా తయారు చేస్తోంది. తీరిక వేళల్లో హెచ్ఎం ఇస్తున్న తర్ఫీదు, మిగతా ఉపాధ్యాయుల సహకారం అందిపుచ్చుకుని అన్ని బాష ల్లోనూ తమ పట్టును పెంచుకొంటున్నారు. మాతృభాష వస్తే మరెన్ని భాషలైనా నేర్వవచ్చనే ఆలోచనతో హెచ్ఎం

తీగల వెంకటయ్య ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి తన ప్రత్యేక బోధనా కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారు. 6, 7, 8, 9 తరగతుల వారికి భాషల గురించి చెప్పి, కేవలం 26 సరలమైన పదాలతో బోధన ప్రారంభించారు. ఎవరైనా ఉపాధ్యాయులు లేని సమయంలో వారి తరగతులను తీసు కుని విద్యార్థులకు దీనిపై పాఠాలు చెప్పారు. విద్యార్థులు కూడా ఇతర భాషలు నేర్చుకోవ టంపై ఆసక్తి చూపడంతో సోంత ఖర్చులతో వారికి మలయాళం, తమిళం, కన్నడ పుస్తకా లను కొనిచ్చారు. ఈ ఆసరాను అందిపుచ్చు కున్న పిల్లలు ఆయా భాషలపై సులువుగా పట్టు సాధిస్తున్నారు. వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకుని, విద్యార్థుల మిగతా పాఠ్యాం శాల కు ఇబ్బంది కలగకుండా మా హెచ్ఎం చేసిన ప్రయోగం సత్ఫలితాలను ఇచ్చింది. విద్యాశాఖ ఉన్నత అధికారులు ఈ నమూనాను పరిశీలించి మిగతా స్కూళ్లకు విస్తరిస్తామ

**నా విశ్వాసం పెరిగింది...ఎన్ని భాషలైనా నేర్వవచ్చు**

నేను రూపొందిం చీన ప్రాజెక్టు నమూనాతో 20–25 రోజుల్లోపు ఏ బాషలైనా నేర్చు కోవచ్చు. అందరు



విద్యార్థులకు దక్షిణ భారత భాషలను నేర్పితే వారి నిత్య జీవనంలో అది ఎంత గానో ఉపయుక్తంగా ఉంటుంది.

**–తీగల వెంకటయ్య, హెచ్ఎం**

ఇంగ్లీష్, హిందీలకు అదనంగా పాఠశాలకు ఒక్క ఉపాధ్యాయుడిని కేటాయిం చినా కనీసం మరో మూడు భాషలు పిల్లలకు నేర్పవచ్చు. పోటీ ప్రపంచంలో కేవలం భాషలపై అవగాహన లేకపోవటం వల్లే చాలా మంది సరైన ఉద్యోగాలు పొందలేక పోతున్నారు. నాగభూషణం, ఆంగ్ల ఉపాధ్యాయుడు.

# సమాచార హక్కు చట్టానికి తూట్లు

(మొదటిపేజీ తరువాయి)

ప్రచారం చేసుకుంటున్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా కోరిన సమాచా రాన్ని అందించినట్లయితే తాము చేసిన తప్పిదాలు బయటపడతాయని దరఖాస్తుదారానికి సమాచారాన్ని అందించకుండా కాలయాపన చేస్తున్నారనే వాదన కూడా మండలంలో బలంగా వినిపిస్తోంది. సమాచార హక్కు చట్టం ద్వారా అందించే సమాచారం తమకు అనుకూలంగా ఉండదని భావించి తమ ఉనికికే ప్రమాదం ఉంటుందని గ్రహించి కోరిన సమాచారాన్ని ఇవ్వకుండా కాలహరణ చేస్తున్నారనే విమర్శలు మండలంలో బలంగా వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వాట్సప్ ద్వారానే సమగ్ర సేవలు అందిస్తున్న ప్రస్తుత తరుణంలో సమాచార హక్కు చట్టం కింద వ్యక్తి అడిగిన సమాచారాన్ని పెద్దపంజాణి మండల విద్యాశాఖాధికారులు అందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభు త్వం ద్వారా మంజూరైన విద్యాశాఖకు సంబంధించిన నిధులు పక్కదోవ పట్టాయని అందుకే సమాచార హక్కు చట్టం ద్వారా కోరిన సమాచారాన్ని ఇవ్వడంలో మండల విద్యాశాఖ అధి కారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా ఉండటంతో సమాచారాన్ని అందించడానికి అనుమానించి సమాచారం అందించడంలో మండల విద్యాశాఖ అధికారు లు వెనుకంజ వేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో సమాచార హక్కు చట్టం పెద్దపంజాణి మండల విద్యాశాఖాధికారులకి చుట్టంగా మారిందని మండలంలోని పలువురు చర్చించుకుంటు న్నారు. కాగా మండల పరిధిలో ప్రతి ఒక్క పాఠశాల స్థితిగతులు, ఉపాధ్యాయుల వివరాలు, ఆ పాఠశాలకు సంబంధించిన ప్రతి విషయము ఏంఈవోల దగ్గర డేటా ఉంటుంది. ఒకవేళ లేని పక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుని ద్వారా డేటాను సేకరించి దరఖాసుదారునికి అందించడానికి నెలరోజుల సమయం సరిపోతుంది. కానీ పెద్దపంజాణి మండల విద్యా శాఖలో గల ఇరువురు ఎంఈఓలలో సమన్వయ లోపం, మండల ఉపాధ్యాయులతో సఖ్యత లేకపోవడంతో పాఠశాలల వివరాలు, పాఠశాల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకోలేక పోతున్నారని విశ్వసనీయ సమాచారం. మండల విద్యాశాఖ అధికారులు తన అధికారాలను బాగా ఉపయోగించు కుంటున్నా తమ పరిధిలోగల సమాచారాన్ని కోరిన దరఖాస్తుదారునికి సమాచార హక్కు చట్టం ద్వారా అందివ్వవలసిన విధులను కూడా నిర్వర్తించవలసిన బాధ్యత ఎంఈఓలకు ఉంది. సమాచార హక్కు ద్వారా దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించకుండా కాలయాపన చేసినట్లయితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని విషయాన్ని కూడా ఎంఈఓలు గ్రహించకపోవడం గమనార్హం. సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న వ్యక్తికి పెద్దపంజాణి మండల విద్యాశాఖ అధికారులు సకాలంలో సమాచారం అందించకపోవడాన్ని విద్యాశాఖలో అప్పిలేట్ అధికారుల ద్వారా సమాచారాన్ని సేకరించినందుకు దరఖాస్తు చేస్తూ, పెద్దపంజాణి మండల విద్యాశాఖ అధికారులు సమాచార హక్కు చట్టం ద్వారా కోరిన సమాచారాన్ని సకాలంలో అందించ కుండా కాలయాపన చేశారని జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.




# మహిళా ఆర్థిక స్వావలంభనే దిశగా చంద్రన్న అడుగులు

**తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్**




**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** మహిళలని ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు... వారి కాళ్లపై వారు నిలబడేలా డ్వాక్రా సంఘాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేసి వారిలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించారు. మహిళలకు అత్యధిక గౌరవం ఇచ్చే పార్టీ తెలుగుదేశం అని తొలి తెలుగు మహిళా స్పీకర్ అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేసిన ఘనత టిడిపికే దక్కిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళల కోసం అనేక పథకాలను రూపొందించింది. మహిళా సంక్షేమం, సాధికారత, భద్రత కోసం వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని అనేక పథకాలు, కార్యక్రమాలను ప్రారంభించింది.

**లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలే లక్ష్యం...** లక్షమంది మహిళలను పారిశ్రామి క వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా సెర్ప్, మెప్మా, ఎంస్ఎంఈ రంగాలలో మహిళల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందుకు సంబంధించి ప్రకటనను సీఎం చంద్రబాబు విడుదల చేశారు.

మెప్మాలో 30 వేల మంది, ర్యాపిడ్‌లో 10 వేల మంది మహిళలు, స్వయం ఉపాధి పథకాల్లో 4 వేలు, కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 4 వేలు, టూరిజం సంబంధిత రంగాల్లో 4 వేలు, తృప్తి హోటళ్లలో 4 వేలు, స్మార్ట్ స్ట్రీట్స్ వెండింగ్ జోన్‌లలో 2 వేల మంది, టిడ్కో లైవ్లీహుడ్ సెంటర్‌లో మరో 2 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. 2025–26 సంవత్సరానికి ఎంఎస్ఎంఈ రంగంలో 10 వేల మందికి జీవనోపాధి కల్పించేందుకు కార్యాచరణను ప్రభుత్వం విడుదల చేసింది.

**భద్రత కోసం శక్తి బృందాలు...** మహిళలు, పిల్లల భద్రత కోసం సీఎం చంద్రబాబు శక్తి బృందాలను ప్రారంభించారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, చిన్నారులపై వేధింపులను నిరోధించడమే ప్రధాన లక్ష్యం గా శక్తి బృందాలు పనిచేస్తాయి. అలాగే నేరాలను అరికట్టడం, తక్షణ సాయం అందించడంతో పాటు వారికి రక్షణ కవచంలా శక్తి బృందాలు ఉంటాయి.

**చేనేత రంగం ద్వారా మహిళలకు చేయూత...** చేనేత రంగాన్ని పరుగులు పెట్టించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేనేత రథాలను ప్రారంభించారు. వీటి ద్వారా చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించాలని నిర్ణయించారు. ప్రతి జిల్లాకు రూ. 60 లక్షలు కేటాయించారు. దీని ద్వారా చేనేత ఉత్పత్తుల విక్రయం మరింత సులభతరం కానుంది. ప్రతి చేనేత మహిళ కు 36 చీరలు నేసే నూలును ఉచితంగా పంపిణీ చేశారు.

**మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ...** రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 50 వేల మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇప్పించ డంతో పాటు వారికి ఉచితంగా మిషన్లు పంపిణీ చేస్తామన్నారు. కుట్టులో ఆధునిక శిక్షణా తరగతులు నిర్వహించి మహిళల స్వయం ఉపాధికి ప్రభుత్వ పరంగా తోడ్పాటు ను ప్రభుత్వం అందించనుంది.

**మహిళలకు రూ.645.52 కోట్ల రుణాలు పంపిణీ...** 7,471 పట్టణ పేద మహిళలకు 645.52 కోట్లు బ్యాంకు రుణాల్ను పంపిణీ చేశారు. ఒక్కో మహిళకు సుమారు రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షలు అందజేశారు.

**లక్షా 43 వేల మంది మహిళలకు రూ.1,826 కోట్ల రుణాలు..** లబ్దిదారులకు రూ.లక్ష మంజూరు కోసం చెక్కులు అందిం చారు. ఉత్పాదక రుణ పథకం కింద 1,826.43 కోట్లు, లక్షా 43 వేల మంది గ్రామీణ మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా స్త్రీ నిధి కింద 1,000 కోట్లు అందించారు.

**ఉత్పత్తుల విక్రయానికి ఫ్లిప్ కార్ట్ సంస్థతో ఒప్పందం...** డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి సంబంధించి ఫ్లిప్ కార్ట్ సంస్థతో ఒప్పందం కుదిరింది. వ్యవసాయ, వ్యవసా యేతర ఉత్పత్తులపై మహిళలకు వ్యాపార శిక్షణ అందించేందుకు డ్వాక్రా క్యాటలిస్ట్ మేనేజ్ మెంట్ సర్వీసెస్‌తో ఒప్పందం కుదుర్చు కుంది.

**ఎంఎస్ స్వామినాథన్ ఫౌండేషన్‌తో ఒప్పందం...** ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు వాల్యూ చైన్ అందించనుంది.

**సర్వీస్ ప్రొవైడర్ల జీవనోపాధికి హోం ట్రయాంగిల్తో ఒప్పందం..** సర్వీస్ ప్రొవైడర్ల జీవనోపాధి అవకాశాలను పెంపొందించడా నికి హోమ్ ట్రయాంగిల్‌తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా 18,515 మంది సర్వీస్ ప్రొవైడర్లకు లబ్ధి చేకూరనుంది. వీరికి నికర ఆదాయం రూ. 15,000 నుండి రూ. నెలకు 35,000. ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, కార్పెం టర్లు, బ్యూటీషియన్లు, గృహోపకరణాల మరమ్మతులు మొదలైన వాటిలో సర్వీస్ ప్రొవైడర్లకు శిక్షణ ఇవ్వబడుతుంది.

**ర్యాపిడోతో మహిళలకు రూ.30 వేల వరకు లబబ్ధి..** ర్యాపిడోతో ఒప్పందం 3నెలల పాటు ఆన్‌బోర్డింగ్ ఛార్జీలు, నెలవారీ ఛార్జీల ను మాఫీ చేస్తుంది. దీని ద్వారా ర్యాపిడోపై మహిళలు రూ. 30వేలు.రాష్ట్రవ్యాప్తంగా మహిళా రైడర్లకు ప్రభుత్వం 1,000 ఎలక్ట్రిక్ వాహనాలను అందించింది. ఇందులో 760 ఇ–బైక్, 240 ఇ–ఆటోలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో 38వ డివిజన్ అధ్యక్షురాలు రేవతి, రజకనగర మహిళా అధ్యక్షురాలు యశోద, 17వ డివిజన్ జనరల్ సెక్రెటరీ హేమావతి, 12వడివిజన్ అధ్యక్షురాలు నీలిమ, 35వ డివిజన్ సుజా తమ్మ, రెండో డివిజన్ అధ్యక్షుడు రామాయాదవ్, మీడియా కోఆర్డినేటర్ చెంగయ్య పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ :కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** నేడు చిత్తూరు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ఉ.9 గం.కల్లా తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. దీని తో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ సభ విజయవంతం చేద్దాం

### జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి పిలుపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ ఆవిర్భావ సభ పిఠాపురంలో జరుగుతుందని శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కొట్టే సాయి పిలునిచ్చారు.



శ్రీకాళహస్తి జిల్లా పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ సభ ఏర్పాట్లపై నియోజకవర్గ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించి ఆవిర్భావ సభ పోస్టర్ను ఆవిష్కరించారు. కొట్టే సాయి మాట్లాడుతూ జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక జరుగుతున్న తొలి సభ కావటంతో జన సైనికులు, వీర మహిళలు రెట్టించిన ఉత్సాహంతో సభకు తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, నాయకులు కుమార్, మహేష్, గరికపాటి చంద్రా. ప్రతాప్ పగడాల సుధాకర్ , నక్క ప్రసాద్, అరిగల వేణు, ఈర్ల చిరంజీవి, ఢిల్లీ బాబు, పసుపులేటి నవీన్, లీలాధర్, బాలాజీ, లోకేష్ కాపునాడు నాయకులు పాల్గొన్నారు.

## పాలూరు మురళీ రెడ్డికి ఘన నివాళులు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** గత కొంత కాలంగా కిడ్ని సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలూరు మురళీ రెడ్డి శనివారం రాత్రి మృతి చెందారు. సమాచారం అందుకున్న సూళ్లూరుపేట మాజీ ఎంఎల్ఏ కిలివేటి సంజీవయ్య, వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మండలంలోని పాలచ్చూరు గ్రామనికి చేరుకుని మురళీ రెడ్డి మృతదేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కట్టా కమలాకర్ రెడ్డి, మద్దాలి సోమశేఖర రెడ్డి, పాదర్తి హరినాద్ రెడ్డి, కలికి మాధవ రెడ్డి, ఒట్టూరు కిషోర్ యాదవ్, వివేక్ తదితరులు ఉన్నారు.



## చర్చి నిర్మాణానికి విరాళం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** వెంగళరాజు కుప్పం పంచాయతీ, వెంగళరాజు కుప్ప గ్రామం, సిఎస్ఐ చర్చిలో ఆదివారం వారంకార్యక్రమంలో పాల్గొని కొత్తగా నిర్మిస్తున్న చర్చి నిర్మాణానికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సహాయం అందించిన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న. ఈ కార్యక్రమంలో పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్ కుమార్, మండల ఉపాధ్యక్షులు చంద్ర, పాలసముద్రం మండల సీనియర్ నాయకులు షణ్ముగం, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటి నగరం మండల అధ్యక్షులు విజయ్, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి అన్నామలై, వెదురు కుప్పం మండలయువజన నాయకులు చందు, పరమేశ్వర్, జనసేనపార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఏక్తా యాంటీ కరప్షన్ రాష్ట్ర అధ్యక్షులకు స్వాగతం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా మీర్ బర్కత్ ఆలీ హష్మీ జరిగింది. ఆదివారం ఆయన శ్రీకాళహస్తికి విచ్చేశారు. ఆయనకు చిత్తూరు జిల్లా అధ్యక్షు లు లాల్ బాషా, చిత్తూరు జిల్లా ఏక్తా యాంటీ కరప్షన్ మీడియా జిల్లా ప్రెసిడెంట్ పి.యాసిన్ ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ఏక్తా యాంటీ కరప్షన్ అధ్యక్షులు మీర్ బర్కత్ ఆలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్నందున అధ్యక్షులుగా ఎన్నుకోవడం చాలా హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా సాహెబ్, మీర్జాన్ సాహెబ్, అన్వర్, సిపిఎం పార్టీ రషీద్, ఎస్ఆర్.రఫీ, రిజ్వాన్ రఫీ, సర్దార్ మహమ్మద్, చాంద్ బాషా పాల్గొన్నారు.



## వైకాపా కుటుంబ సభ్యుల చిన్న కార్యక్రమానికైనా హాజరవుతా

### మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి మండలం ఏంపేడు గ్రామం వైఎస్ఆర్సిపి కార్యకర్త సతీమణి శ్రీమంతం కార్యక్రమంలో బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం స్థాయిలో వైయస్సార్ సిపి కుటుంబ సభ్యులలో జరిగే చిన్న కార్యక్రమానికి సైతం హాజరై వారి యోగ క్షేమాలను అడిగి తెల్సుకుంటానని శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీకాళహస్తి మండలంలోని ఎంపేడు గ్రామానికి చెందిన వైయస్సార్సీపి కార్యకర్త పుల్లూరు దయాకర్ రెడ్డి సతీమణికి పుల్లూరు పల్లవి సీమంతం కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ నేపథ్యంలో పుల్లూరు



దయాకర్ రెడ్డి తమ సతీమణి పల్లవి శ్రీమంతం కార్యక్రమానికి హాజరై తమ దంపతులను ఆశీర్వదించాలని బియ్యపు మధుసూదన్‌రెడ్డిని ఆహ్వానించారు. కార్యకర్త ఆహ్వానం మేరకు ఆదివారం ఏంపేడు గ్రామానికి వెళ్లి పుల్లూరు దయాకర్ రెడ్డి, పల్లవి దంపతులను ఆశీర్వదించారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తల యోగక్షేమాలను తెలుసుకొని వారికి అండగా నిలబడడమే తమ ఉద్దేశమని చెప్పారు. కార్యకర్తలు ఇంటిలో జరిగే ఏ చిన్న కార్యక్రమమైనా తమకు తెలిస్తే తాను వెళ్లి వారికి అండగా ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో ఎంపేడు వైయస్సార్సీపి కార్యకర్తలు జంగాలపల్లి శ్రీనివాసులు రెడ్డి, పుల్లూరు రాజేంద్రప్రసాద్ రెడ్డి, నాగోలు భాస్కర్ రెడ్డి, నాగోలు సురేష్ రెడ్డి, నాగోలు ప్రసాద్ రెడ్డి, పి. రాజేష్, ఎం. పాపయ్య యాదవ్, ఎం. మోడీ యాదవ్, నెల్లూరు ప్రతాప్, పుల్లూరు చెంగారెడ్డి, రంగినేని చెంచయ్య నాయుడు, కోటేశ్వరరావు నాయుడు, ఇనగలూరు సర్పంచ్ చెలికం నాగరాజు రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ కన్వీనర్, రెడ్డిపల్లి సర్పంచ్ వేంపల్ల సురేంద్ర యాదవ్, పులికొండ ఈశ్వరయ్య, మనవాసి ప్రసాద్‌యాదవ్, జగ్గరాజు పల్లి శివకుమార్, వెంకటగిరి కౌన్సిలర్ కందాటి రాజారెడ్డి, సట్టు నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా.. ఇష్టపడి చదవాలి

### కరస్పాడెంట్ జి.మురళి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా.. ఇష్టపడి చదవితే వారు నిర్దేశించుకున్న ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విజ్ఞాన తేజ పాఠశాల కరస్పాడెంట్ జి.మురళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తొమ్మిదవ తరగతి విద్యార్థులు వచ్చి సీనియర్ విద్యార్థులు అయిన పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. అదేవిధంగా పదో తరగతి విద్యార్థులు వారి జూనియర్ విద్యార్థులు ఎలా వినయ విధేయతలతో మెలగాలి, గురువులు, తల్లిదండ్రుల పట్ల ఎలాంటి వినయ విధేయతలు కలిగి ఉండాలి... ఎలా మసలుకోవాలని తెలియ చేసి వారి భాధ్యతలను 9వ తరగతి విద్యార్థులకు అప్పగించారు. అదే విధంగా కరెస్పాండంట్ జి.మురళి మేడ్లడుతూ భవిష్యత్తులో ఎలా మసలుకోవాలి, కాలేజీ జీవితం ఎలా ఉంటుంది.. తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరీ మాట్లాడుతూ పరీక్షలు రాసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియ చేస్తూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే మీరనుకున్న ఉన్నత స్థానాలను అదిరోహించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లోకతేజ, టీచర్స్ సుభాషిణి, జ్యోతి, ప్రియరాణి, త్రిలేఖ, వి.సుశీల, ఎస్.సుశీల, రమాదేవి, యమున, కరిష్మా, మల్లికా, సునీత, భూపతి మరియు లీడ్ అకడమిక్ ఇన్‌చార్జి సెల్వకుమారి హాజరై విద్యార్థినీ విద్యార్థులను ఆశీర్వదించారు.



## చెత్తబుట్టలు పంపిణీ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని బంగారమ్మ పేట గ్రామపంచాయతీ నందు మోదుగుల పాలెం గ్రామంలో రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం కార్యానిర్వాహక కార్యదర్శి,స్థానిక సర్పంచ్ దేవా రెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి చెత్తబుట్టల పంపిణీ మరియు ఇంటి పన్ను బకాయిలను వసూలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పన్ను రూపంలో వచ్చిన నిధులతో స్థానిక అవసరాల కోసం ఉపయోగించి పంచాయతీని ఆదాయం మార్గంలో నడిపించి పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేదానికి దోహదపడతాయన్నారు. అదేవిధంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రతి ఇంటికి 24 గంటలు నీటి సరఫరా చేసేదానికి ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి సర్వేపల్లి వెంకటగిరి గూడూరు సూళ్లూరుపేట 8000 కోట్ల రూపాయలను మంజూరు చేసి కండలేరు రిజర్వాయర్ నుంచి పంపింగ్ ద్వారా స్థానిక మండల కేంద్రాల్లో చెరువులకు నీటిని నింపి ఆ చెరువుల ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికి 24 గంటలు నీటి సరఫరా చేసేదానికి అడుగులు వేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్లు కస్తూరమ్మ, పంచాయతీ కార్యదర్శి రమాప్రభ, గంగా బత్తిన వెంకట కృష్ణయ్య, ఇరుగు వెంకటసుబ్బయ్య, పుట్టు గురవయ్య, గుంతపూడి గురవయ్య, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని ఉందని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు నియోజకవర్గం కమ్మనపల్లి కస్తూరిభాగాంధీ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బోరు మోటార్ ను పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. గత రెండు నెలలుగా పాఠశాలలో నీటి కొరత ఉండడంతో అధికారులు ఎమ్మెల్యేకు సమస్యను విన్నవించారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన బోరు మోటార్ మంజూరు చేయించారు. రెండ్రోజుల క్రితం పాఠశాల ఆవరణలో బోరు వేయడంతో నీరు పుష్కలంగా పడ్డాయి. దీంతో ఇక్కడి కస్తూరిబా పాఠశాలతో పాటు మోడల్ పాఠశాలలోని విద్యార్థినులకు నీటి సమస్య తీరింది. విద్యార్థుల అవసరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే చొరవ చూపించినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యేను సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని, విద్యార్థులకు అవసమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరిభా, మోడల్, గురుకుల పాఠశాలల హెచ్‌ఎంలు స్వరూప, అనిత, నాగజ్యోతిలతో పాటు టీడీపీ నాయకులు కిషోర్ గౌడ్, సుబ్రహ్మణ్యం శెట్టి, రఘుచంద్రగుప్త మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## అసాంఘిక చర్యలకు దూరంగా ఉండాలి : సీఐ

**గూడూరు, మేజర్ న్యూస్:** అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు దూరంగా ఉండాలని ఒకటవ పట్టణ వలయాధికారి శేఖర్ బాబు పేర్కొన్నారు. ఆదివారం వేకువజామున పట్టణ పరిధి లోని అరుందతీ వాడలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. నేర నియంత్రణ లో భాగంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డిఎస్పీ గీతా కుమారి సూచనలతో ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ పరిది లోని ఆరుందతీ వాడలో వన్ టవున్ సిఐ శేఖర్ బాబు ఆద్వర్యం లో ఒకటవ పట్టణ ఎస్పై లు తిరుపతయ్య, వెంకయ్య, 2 టవున్ ఎస్సై గోపాల్, సిబ్బంది తెల్లవారు ఝామున కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్ లో సుమారు 130 ఇళ్ళ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కొందరి వద్ద ఎటువంటి ధ్రువ పత్రాలు లేని 13 బైక్ లును గుర్తించి వాటిని స్వాదీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడడం, రవాణా చేయడం, కలిగి వుండడం నేరమన్నారు. ఇదే సమయంలో నేర ప్రవృత్తి తో జీవితాలు నాశనం చేసుకోవద్దని, సమాజంలో శాంతి భద్రతలను విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టాలను ఎవరైనా అతిక్రమించితే కఠినంగా శిక్షలు వుంటాయని పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తూ వుంటారని పేర్కొన్నారు.



## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు

**గూడూరు రూరల్, మేజర్ న్యూస్:** బిజెపి రాష్ట్ర కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం పట్టణ పార్టీ కార్యాలయంలో ప్రజలలో నిత్యముండే ప్రజా నేత సన్నారెడ్డి దయాకర్ రెడ్డి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు ధనంజయ రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు బైరప్ప కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు గాలి ప్రకాష్ నాయుడు బిజెపి నాయకులు నరేంద్ర, ప్రవీణ్ రెడ్డి, పెంచలయ్య బాలమణి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్, వివిధ మోర్చాల నాయకులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నా పొలాన్ని నాకు స్వాధీనం చేయండి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మేజర్‌న్యూస్:** తనకు పిత్రార్జితంగా సత్యవేడు మండలం, ఆరూరు గ్రామం ఇరువలం పోస్టులో 25 సర్వే నంబర్లలో 13 ఎకరాల భూమి ఉంది.ఆ భూమిలో 7 ఎకరాలు మామిడి తోట,రెండు ఎకరాలు వరి పైరు, మిగిలిన చెరువు కింద పంటలు,పాడి ఆవులను మేపుకుంటున్నానని ఆరూరు గ్రామానికి చెందిన రైతు తేజోమయానందం తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2007లో అప్పటి ప్రభుత్వం స్పెషల్ ఎకనామిక్ జోన్ సెజ్ ల ఏర్పాటుకు ఆరూరు గ్రామ పరిధిలో భూసేకరణను చేపట్టారు. రెవెన్యూ అధికారులు ల్యాండ్ ఆక్విజిషన్ ద్వారా నా భూమిని కూడా ఇవ్వాలని కోరగా నేను సున్నితంగా తిరస్కరించడం జరిగింది. అయితే ఏమి జరిగిందో తెలియదు కానీ 2011లో నా ప్రమేయం లేకుండా నా పేరుపై ఉన్న భూమిని శ్రీ సిటీ వారిపై ఆన్లైన్లో మార్పు చేశారు.దీనిపై అధికారులు చుట్టూ తిరుగుతూ హైకోర్టులో కేసు (31724/2016)కూడా వేశాను. కానీ శ్రీ సిటీకి సంబంధించి వారు ఇటీవల నాపై స్థానిక కోర్టులో వ్యాజ్యం వేసి ఇంటీరిం ఆర్డర్లు తీసుకువచ్చి నా పొలంలో దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారు.భూ సేకరణ చట్టం 1894 ప్రకారం రైతు నుండి భూమి తీసుకున్న దానిలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా ఐదేళ్లు గడిస్తే సదరు భూమిని ఆ రైతుకే తిరిగి ఇవ్వాలని ఉంది. శ్రీ సిటీకి సంబంధించిన వారితో నాకు ప్రాణహాని ఉంది. అధికారులు ఎవరూ బాధితుడైన నాకు న్యాయం చేయడం లేదు. కనుక ప్రభుత్వ ఉన్నతాధికారులైన స్పందించి నాకు జరిగిన అన్యాయంపై పూర్తిస్థాయి విచారణ జరిపించి,నా పొలాన్ని నాకు స్వాధీన పరచాలని వేడుకుంటున్న అన్నారు.



## భూ యజమానులుగా ఉన్న మాకు పరిహారం ఇవ్వలేదు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** సత్యవేడు మండలం,ఆరూరు గ్రామం, ఇరువలం పోస్టులో 1940 ప్రాంతం నుండి మా స్వాదీన అనుభవంలో ఎ93.75 సెంట్లు ఉన్న భూములకు 2007లో శ్రీ సిటీ ఏర్పాటు కోసం చేసిన భూసేకరణలో భూ యజమానులుగా గుర్తింపబడ్డ మాకు ఎటువంటి నష్టపరిహారము ఇవ్వలేదని భూ యజమాని గణపతి కుమారుడు సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు.మా కుటుంబంలో జరిగిన మరణాల కారణంగా మాకున్న భూమిని సరిగా పట్టించుకోక లేకపోవడం జరిగిందన్నారు. అయితే 2007లో భూసేకరణ చేయాలని అప్పటి ప్రభుత్వం నోటీసు జారీ చేసిన రికార్డుల్లో మా నాన్న గణపతి పేరుపై భూమి ఉందని అధికారులే ధృవీకరించారు. అయితే ఈ భూసేకరణకు తమ కుటుంబం నుండి ఎవరు సమ్మతి తెలప లేదన్నారు.భూ సేకరణలో మాకు కాకుండా వేరొక రికి భూ పరిహారాన్ని ఇచ్చినట్లుగా అధికారులు రికార్డుల్లో సృష్టించారని అధికారులు రికార్డులను పరిశీలించి ఇప్పటికైనా పూర్తిస్థాయి విచారణ జరిపి, ప్రభుత్వం ద్వారా లీగల్ హైర్‌గా ఉన్న గణపతికి భూ నష్టపరిహారాన్ని అందించాలి. లేకపోతే కోర్టును ఆశ్రయిస్తామన్నారు.



## ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్, తిరుపతి అరవింద్ ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం బీఎన్ఆర్ పేట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు ప్రారంభించారు. వైద్య శిబిరంలో అరవింద్ కంటి ఆసుపత్రి వైద్యులు డా.తనూజ, డా.సాహిత్యలు వైద్య శిబిరానికి వచ్చిన వారికి కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టిలోపాలు ఉన్న వారిని, ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి ఉచిత చికిత్సలకు ఎంపిక చేశారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి 170 మంది హాజరై వైద్య చికిత్సలు చేసుకున్నారు. అనంతరం వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు సీఆర్ రాజన్, సీనియర్ నాయకులు చంద్ర ప్రకాష్, తెదేపా అధికార ప్రతినిధి వి.సురేంద్ర కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు శశికర్ బాబు, తెదేపా నాయకులు మనోహర్ నాయుడు, జయచంద్ర నాయుడు, మేసక్, మోహన్ రాజ్, రఘు, శ్రీనివాసులు, నీలకంఠ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అరగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985- 86:వ సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించు కున్నారు. అరగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉపాధ్యాయులు యాగమూర్తిపిళ్ళై, ఎల్ కృష్ణారెడ్డి సుందరరాజులు, జగత్ జ్యోతిశ్వరరెడ్డి, వెంకటస్వామి, బాబుసాహెబ్, కృష్ణమూర్తి నాయుడు, రాజేశ్వరి, లోకేశ్వరి, శ్రీదేవి, మొగిలమ్మ హాజరయ్యారు. సీనియర్ విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు యాగమూర్తిపిళ్లై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను బాగా చూసుకున్న రోజే వారి చదువులకు సార్థకత అవుతుందన్నారు. అదే విధంగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెడుదారి పట్టకుండా చదివించుకుని, వారి అభివృద్ధికి పాటు పడాలన్నారు. ముఖ్యంగా తమ పిల్లలు సెల్ ఫోన్లు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పలువురు పూర్వ విద్యార్థులు ప్రసంగించారు. 39 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలిసి ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు గడపడం సంతోషాన్నిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన కార్యక్రమ నిర్వాహకులు కేబీ ఉమాపతి, ధర్మేంద్ర, జయంతిరెడ్డి, మన్నారు ప్రసాద్, కుమార్ నాయుడు, రెడ్డిప్రసాద్, మాధవి, కమలాపతి, సుకుమార్, పూర్ణచంద్ర, శ్రీనివాసులుతో పాటు దాదాపు 200 మందికి పైగా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## పేద మహిళలకుచీరల పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని చర్చి వీధిలో ఉన్నటువంటి 70 మంది నిరుపేద మహిళలకు ఆదివారం ఉదయం మొహమ్మద్ ఫక్రుద్దీన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాటన్ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ మగ్దూమ్ మొహిద్దిన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ మాసంలో రంజాన్ పండుగను దృష్టిలో ఉంచుకొని నిరుపేద నిరాశ్రయులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నామని ఇది 16వ సంవత్సరము అని అన్నారు. ముందుగా చర్చి వీధి పాత బస్టాండు గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి మహిళలకు దుస్తులు పంపిణీ చేయడం ఆనవాయితీ అని అలాగే షాదీ మంజిల్లో 12 వ తేది బుధవారం ఉదయం 9 గంటలకు 786 దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే టోకెన్లను పంపిణీ చేసి ఉన్నామని టోకెన్లు తీసుకోని వారు మా సంస్థ ప్రతినిధులను గాని లేదా నేరుగా కార్యక్రమం జరిగే రోజున ఉదయం 8గంటలకు షాది మంజిల్ వద్దకు వస్తే టోకెన్లు తీసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమం లోనే సమాజ సేవలో భాగస్వాములైనటువంటి వారిని సేవా గుణం కలిగినటువంటి వారిని సత్కరించబోతున్నామన్నారు. మొహమ్మద్ అన్వర్ భాయ్ మాట్లాడుతూ గత 16 సంవత్సరముల నుండి ఎంఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో నేను కూడా హాజరవుతూ రావడం నాకు చాలా సంతోషాన్నిస్తుందని ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ మగ్దూమ్ మొహిద్దీన్, సంస్థ ప్రతినిధులు మొహమ్మద్ అన్వర్ భాయ్,షేక్ అబ్దుల్ రెహమాన్, కరిముల్లా, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు గుడిపల్లిలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుప్పం రోసా మిస్టికా స్కూల్ వ్యవస్థాపకురాలు రూబీ కుప్పిగానిపల్లి పంచాయితీ మహిళా సంఘాల మహిళలు వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుడిపల్లి మండల మాజీ ఎంపీపీ మునిరాజు, లయన్స్ క్లబ్ అడ్వైజర్ డా. ఎ. మహేష్, ప్రొఫెసర్ డా. యశోద, మహిళా అధ్యక్షురాలు పద్మ, అడ్వకేట్ కె.వి ప్రసాద్, వాసు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మునిరాజు మాట్లాడుతూ మహిళలు ప్రస్తుతం అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మహిళలు కేవలం వంటింటికే పరిమితం కాకుండా పలు రంగాల్లో రాణిస్తూ వారు కూడా పురుషులకు సమానంగా వారి జీవన శైలిని కొనసాగిస్తున్నారు అని, మన గ్రామాల్లో ఉన్న మహిళలకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తాము ఇప్పుడు ముందుంటామని తెలుపుతూ స్వయం ఉపాధికి ప్రోత్సహిస్తామని తెలిపారు. అదేవిధంగా డా.ఎ.మహేష్ మాట్లాడుతూ ప్రతి మహిళ కూడా ఒక శక్తిగా ఎదగాలని ప్రతి ఒక్కరు కూడా ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ శాసించే స్థాయిలో ఉన్నారని దీనిని ప్రతి ఒక్కరు గ్రహించి ఎవరు కూడా తక్కువ కాదని మన గ్రామ స్థాయిలోని మహిళలు కూడా నిరూపించాలని అందుకు ఎటువంటి సహాయం కావాలన్నా తమ నుండి అందిస్తామన్నారు. అదేవిధంగా రోసా మిస్టికా వ్యవస్థాపకురాలు రూబీ ఆగ్నెస్ మాట్లాడుతూ మహిళలు మూఢనమ్మకాలని వదిలి ప్రస్తుత ఆధునిక కాలంలోకి రావాలని కొన్ని మారుమూల గ్రామాల్లో వితంతు మహిళలు, ఒంటరి మహిళలను చిన్నచూపు చూస్తున్నారని వాటన్నిటిని కూడా ఎదిరించి ప్రస్తుత సమాజంలో గెలవాలని అందుకోసమే తనవంతుగా ఒంటరి మహిళలకు అండగా ఉండాలని ఉద్దేశంతో స్వయం సహాయక సంఘాల ద్వారా వారికి సంఘాలు ఏర్పాటు చేసి వారికి జీవన ఉపాధి కల్పించాలని సంకల్పంతో ఒంటరి మహిళలకు సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాడేపల్లి గ్రామానికి చెందిన రత్నశీల వారి బృందం కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అనంతరం వారికి బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో రోసా మిస్టికా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.



# శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ప్రారంభం

## తొలిరోజు సీతారామలక్ష్మణ,ఆంజనేయులు తెప్పపై విహారం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ఆదివారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. విద్యుద్దీపాలు, పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై సీతలక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి దర్శనమిచ్చారు. ముందుగా సాయంత్రం 6 గంటలకుసీత లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీ రామచంద్రుని ఉత్సవమూర్తుల ఊరేగింపు మొదలైంది. ఆలయ నాలుగు మాడ వీధుల గుండా పుష్కరిణి వద్దకు చేరుకుంది.తొలిరోజు శ్రీ సీతా రామలక్ష్మణ ఆంజనేయస్వామివారు పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు తిరిగి భక్తులను ఆశీర్వదించారు. వేదం, గానం, నాదం మధ్య తెప్పోత్సవం వేడుకగా జరిగింది.ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చినజీయర్ స్వామి, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# సురక్షితమైన డ్రైవింగ్ మీ జీవితాన్ని, ఇతరుల జీవితాలను రక్షిస్తుంది




**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణ చారి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు నేడు హైవే రోడ్డు లో ఆర్.సి పురం జంక్షన్ మరియు వార్త క్రాస్ నందు వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. ప్రజల శ్రేయస్సు కోరి తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరుతూ వాహన తనిఖీలు నిర్వహించడం అయిందనిరికార్డ్స్ లేనటువంటి 20 ద్విచక్ర వాహనాలు, 02 కార్లు మొత్తం 22 వాహనాలను సీజ్ చేయడమైనదని ,ట్రాఫిక్ నియమాలు పాటించండి సిగ్నల్స్, స్పీడ్ లిమిట్స్ ట్రాఫిక్ సైన్లను ఖచ్చితంగా పాటించండి. సురక్షితత కోసం బైక్ ఛలించేటప్పుడు హెల్మెట్ కారు ఛలించేటప్పుడు సీట్ బెల్ట్ ధరించండి. మద్యపానం చేసిన తర్వాత వాహనం నడపడం సంపూర్ణంగా తప్పించండి. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకం నిషేధించండి. పెద్ద వాహనాలతో సురక్షిత దూరం పాటించండి.ఈ కార్యక్రమంలో పురుషోత్తం రెడ్డి ఎస్సై ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుంభాభిషేక వేడుకలలో పాల్గొన్న మాజీ కిలివేటి సంజీవయ్య

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మండలంలోని తిమ్మాజీకండ్రిగ గ్రామంలో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయ కుంభాభిషేక వేడుకలను గ్రామస్థులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలో భాగంగా ఆదివారం సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొని స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. ముందుగా గ్రామస్థులు, ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి,అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందించారు.ముందుగా గ్రామస్థులు ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామిఅమ్మవార్ల తీర్థప్రసాదాలు అందించారు. గ్రామస్తులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామం సుబక్షంగా ఉండాలని రైతులు వాడి పంటలతో సిరిసంపదలతో సంతోషంగా ఉండాలని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కలికి మాధవరెడ్డి, ఒట్టూరు కిషోర్ యాదర్, వివేక్, తేజ, వైకాపా నాయకులు ఉన్నారు.





# కామిరెడ్డి కి అభినందనల వెల్లువ

## రాష్ట్ర కార్యదర్శిని గజమాలతో సత్కరించిన ఎంపిపి, జడ్పీటీసి

## పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చిల్లకూరు గ్రామానికి చెందిన ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు.ఈ మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. గతంలో ఈయన ఎన్డిసిసిబి చైర్మన్‌గా పని చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన మాజీ సీయం వై.యస్ జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియచేసారు. నూతన పదవి చేపట్టడంతో ఆదివారం మండలంలోని వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున అయన నివాసానికి తరలి వచ్చి ఆయనకు అభినందనలు తెలిపారు.మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, మండల వైసీపీ కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డిని శాలువాతో సత్కరించి గజమాల వేసి అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఇలాంటి పదువులు మరెన్నో దక్కించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పునాబాక ఎంపిటిసి సభ్యులు కన్నలి కుమార్ స్వామి, వైసీపీ నాయకులు కరుణం రఘు నాయుడు, కట్టా బాలసుబ్రమణ్యం,ఎల్లు మోహన్,సాగి జితేంద్ర,బండి బాలు,కన్నలి బాలాజీ, గంజి దయా కృష్ణా యాదవ్, అట్ల కృష్ణయ్య, అట్ల గోపాల్, చుట్టు గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
|---|---|